MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

GHMC hmda Growing Global TS-bPASS

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 23-04-2026







- ప్రభుత్వ హామీల అమలుపై డిమాండ్, వేతన సవరణలు, ఉద్యోగ భద్రతపై పోరాటం
- సంపూర్ణ మద్దతు ప్రకటించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ
- సంగారెడ్డిలో డిపో ముందు కార్మికుల తో కలిసి ఆందోళన
- ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి
- లేదంటే రాష్ట్రవ్యాప్తంగా సమ్మె ఉదృతం చేస్తామని టిఆర్పీ హెచ్చరిక

## ఆర్టీసీని ప్రభుత్వంలొ

02

# విలీనం చెయ్యాలి

### మొదటి రోజే ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా సమ్మె విజయవంతం

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, ఏప్రిల్ 22:**

ఆర్టీసీ సంస్థను కాపాడటంతో పాటు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం టిజిఎస్ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం నుంచి ఆర్టీసీ కార్మికులు సమ్మెలోకి దిగారు. మొదటి రోజే ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా సమ్మె విజయవంతంగా కొనసాగింది. డిపోల వద్ద కార్మికులు నిరసనలు చేపట్టి "కార్మిక ఐక్యత వర్ధిల్లాలి" అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ... సంస్థ భవిష్యత్తు, ఉద్యోగ భద్రత, వేతన సవరణలు వంటి కీలక అంశాలపై ప్రభుత్వం స్పందించకపోవడం వల్లే సమ్మెకు దిగాల్సి వచ్చిందన్నారు.

## గుర్రంపోడు మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం.

**ముగ్గురు మృతి, ముగ్గురికి గాయాలు**

**ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ పవార్.**

02



శాంతిభద్రతలను కాపాడాల్సిన రక్షక భటుడే భక్షకుడిగా మారితే, ఇక సామాన్యుడికి దిక్కెవరు!? న్యాయం చేయమని వెళ్లిన బాధితులపైనే ఎదురు కేసులు బనాయిస్తూ, అరాచక పాలన సాగిస్తున్నారన్న ఆరోపణలు ఇప్పుడు మర్రిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర కలకలం రేపుతున్నాయి. విధి నిర్వహణలో విచక్షణ మరిచి, అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారారన్న, విమర్శలు ఎదుర్కొంటున్న మర్రిగూడ ఎస్సై తీరుపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు.




02

## మర్రిగూడ పోలీస్ స్టేషన్‌లో

# ఖాకీ అరాచకం

**బాధితులపైనే అక్రమ కేసులు?..రక్షణ కవచమా.. రాక్షసత్వమా?**

**మర్రిగూడ ఎస్సై తీరుపై ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆగ్రహం.**




02

# మర్రిగూడ పోలీస్ స్టేషన్‌లో ఖాకీ అరాచకం





మండల పరిధిలోని వెంకెపల్లి తండాకు చెందిన ఒక వ్యక్తి, తన కుమారుడిని సాక్షిగా పెట్టుకుని, సెల్ఫీతో కన్నీటి పర్యంతమవుతూ ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి వీడియో రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఆ కుటుంబానికి న్యాయం చేయాల్సిన ప్రాథమిక బాధ్యతను విస్మరించిన ఎస్సై, విద్దూరంగా బాధితుల పక్షాన నిలిచిన 15 మంది అమాయకులపై కేసులు నమోదు చేయడం గమనార్హం. ఈ ఉదంతంపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో బాధితులను వేధించే అధికారులకు తావులేదంటూ, జిల్లా ఎస్పీకి ఫోన్ చేసి, సదరు అధికారిని తక్షణమే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారని సమాచారం.

**అవినీతి 'పెట్రోల్' మంటలు**

గతంలో బీఆర్ లో ఉన్నప్పటి నుండే వివాదాస్పద ముద్ర పడ్డ సదరు అధికారి, మర్రిగూడలో అడుగుపెట్టిన నాటి నుండి తనదైన శైలిలో చక్రం తిప్పుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. లెంకలపల్లి పేకాట కేసులో విముక్తి కల్పించేందుకు నిందితుల నుండి, ఒక మాజీ ప్రజాప్రతినిధి ఖాతా ద్వారా, యాభై వేల రూపాయల నగదు బదిలీ జరిగిందని, ఆ మొత్తాన్ని ఒక పెట్రోల్ బంక్ వద్ద మార్చుకున్నారనే ప్రచారం ఇప్పుడు మండల వ్యాప్తంగా సాగుతుంది. హోటల్ బిల్లులు కూడా బాధితులతో కట్టించే స్థాయికి అధికారి ఆలోచనలు ఉన్నాయని తెలుస్తుంది. విందులు, వినోదాల కోసం రిసార్టులలో కాలక్షేపం చేస్తున్నారని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు.

**యువతపై కక్షసాధింపు?**

భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి జరుపుకున్న యువకులపై, డీజే నెపంతో కేసులు పెట్టడం, ఆత్మహత్య చేసుకున్న కాంగ్రెస్ వార్డు మెంబర్ కుటుంబానికి, అండగా నిలిచిన వారిని నేరస్థులుగా చిత్రీకరించడం వెనుక, రాజకీయ ప్రేరేపిత కోణం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నాంపల్లి మండలానికి చెందిన ఒక అధికార పార్టీ నేత అండదండలతోనే ఈ ఖాకీ అరాచక పర్వం కొనసాగుతోందని, మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. సదరు ఎస్ఐ మాయి ముంత ఇక్కడే ఉందని, పాలివారు దామెరభీమనపల్లి వారేనని, పలు కేసులలో స్థానిక ప్రేమను చూపుతారనే విమర్శలు వినపడుతున్నాయి. పోలీసు వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం కలగాలంటే, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, మర్రిగూడలో జరుగుతున్న అక్రమాలపై నిఘా విభాగంతో విచారణ జరిపించాలని విశ్లేషకులు సూచిస్తున్నారు. అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేసి, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారిపై, కఠిన చర్యలు తీసుకోకపోతే, బాధితులు రోడ్లపైకి వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరికలు వినిపిస్తున్నాయి...

# ఉపాధి హామీ కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలి ఈ – కేవైసీని ఎత్తివేయాలి

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం)ఏప్రిల్ 22:** ఉపాధి హామీలో పనిచేస్తున్న కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనికి కార్మికులను దూరం చేసే ఈ కేవైసీని వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వానికి వారు సూచించినారు.బుధవారం మోటకొండూర్ మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం నర్సింహ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పనిస్తున్న కూలీలకు రోజు కూలీ ఎంతనో కూడా తెలియని అయోమయ పరిస్థితులలో ఉన్నారని, రోజు కూలీ ఎంతనో తెలియజేసే పే స్లిప్పులు ఇవ్వడం లేదని అన్నారు. ఇప్పటికైనా వారం వారం కూలీలకు పే స్లిప్పులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూలీలను అడిగినప్పుడు 150 నుంచి 200 రూపాయలు ఇస్తున్నారని చెప్తున్నారని మరి ప్రభుత్వం నిర్ణయించిన 307 రూపాయలన్నా ఇవ్వాలి కదా అని ప్రశ్నించారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ - కేవైసీ వల్ల చాలామంది కూలీలు ఉపాధికి దూరమవుతున్నారనీ వెంటనే ఉపాధి హామీ ఈ- కేవైసీ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మిక జిల్లా ప్రధాన కార్యదర్శి బొలగాని జయరాములు మాట్లాడుతూ మోటకొండూరు మండలం సాగునీరు వసతి లేక వ్యవసాయం లేక చాలామంది వ్యవసాయ కూలీలకు ఉపాధి



దొరకడం లేదని ప్రభుత్వము కనీసం ఉపాధి హామీలో 200 రోజుల పని దినాలు కల్పించి అందరికీ పని కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం భూమిలేని పేదలకు 12 వేల రూపాయలు ఇస్తానన్న హామీని కూడా అమలు చేయాలని కోరారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగిస్తూ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన విబి-జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కొల్లూరు ఆంజనేయులు, టెక్నికల్ అసిస్టెంట్ ఏ. మంగ , మేటు హరిబాబు, వ్యవసాయ కార్మిక సంఘం కొల్లూరి శ్రీహరి, సుధాకర్, రమేష్, నాగరాజ్, గాదుల శ్రీను, సత్యలక్ష్మి, జ్యోతి, అశ్విని, గణేష్ పద్మ, రజిని, సరిత, దివ్య, మల్లేష్ జహంగీర్, మల్లయ్య, నరసింహులు, బాల నరసింహ, మానస, లక్ష్మి, అఖిల, భాగ్యలక్ష్మి బాలమణి, లింగమ్మ, మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ రక్షణ కోసం సమ్మె, ఆర్టీసీ ని ప్రభుత్వం లో విలీనం చెయ్యాలి

ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడం, 2021 వేతన సవరణను 30 శాతం ఫిట్మెంట్‌తో అమలు చేయడం, 2025 వేతన సవరణ అమలు, మహాలక్ష్మి పథకం కింద ప్రతినెల రూ.400 కోట్లు విడుదల చేయడం వంటి డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడం, తాత్కాలిక పోస్టులను శాశ్వతంగా మార్చడం, ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించడం, డ్రైవర్లు, కండక్టర్లపై పనిభారాన్ని తగ్గించడం, కెఎంపీఎల్, ఈపీకే వేధింపులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వం కొనుగోలు చేసి ఆర్టీసీకి ఇవ్వాలని, అద్దె బస్సులు, డ్రైవర్లను విలీనం చేయాలని కోరారు. బలవంతపు బదిలీలను రద్దు చేసి, 2019 సమ్మె కేసులను ఎత్తివేయాలని, మహిళా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచి ఖాళీలను భర్తీ చేయాలని, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు.

**సంపూర్ణ మద్దతు ప్రకటించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ**

ఆర్టీసీ కార్మికుల సమ్మెకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ తన సంపూర్ణ మద్దతు ప్రకటించింది. సంగారెడ్డి ఆర్టీసీ డిపో ముందు కార్మికులతో కలిసి ఆందోళన చేపట్టి, వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్యూనిటీ అధ్యక్షుడు రమేష్ యాదవ్, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎం.డి. నవాజ్, మహిళ అధ్యక్షురాలు ప్రేమలత, జిల్లా అధ్యక్షుడు రవి నాయక్, మండల అధ్యక్షుడు ఎం.డి. యూసుఫ్, టౌన్ అధ్యక్షుడు ఇర్ఫాన్, సబరి తదితర పార్టీ శ్రేణులు, కార్మికులు పాల్గొన్నారు. సమ్మె విజయవంతమైతేనే ప్రభుత్వం స్పందిస్తుందని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.

# గుర్రంపోడు మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం.

**నల్లగొండ నిఘా ప్రతినిధిక్రైమ్ మిర్రర్:** గుర్రంపోడు మండల పరిధిలోని వద్దిరెడ్డిగూడెం గ్రామ శివారులో, బుధవారం సాయంత్రం 4: 20 గంటల సమయంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అలుగుబెల్లి జైపాల్ రెడ్డికి చెందిన టిఎస్ 05 ఎఫ్.పి 2277 నెంబర్ గల, కియా సెల్టోస్ కారులో మరెడ్డి బాల్ రెడ్డి, మరెడ్డి అలివేలు, మాలె వెంకటమ్మ, మాలె మంజుల కలిసి, నల్లగొండలో జరిగిన ఒక కార్యక్రమానికి హాజరై దేవరకొండ వైపు వెళ్తుండగా, వద్దిరెడ్డిగూడెం గ్రామ శివారుకు చేరుకునే సరికి, కారు డ్రైవర్ జైపాల్ రెడ్డి కారును అతివేగంగా, నిర్లక్ష్యంగా నడిపి, వారికి ఎదురుగా మల్లేపల్లి వైపు నుండి గుర్రంపోడు వస్తున్న, టిఎస్ 05 ఈవి 2192 నెంబర్ గల స్ప్లెండర్ మోటార్ సైకిల్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న నర్సింగ్ ధనుంజయ, నర్సింగ్ మధుబాబు తీవ్ర గాయాల పాలై సంఘటన స్థలంలోనే మరణించారు. కారులో ఉన్న మరెడ్డి బాల్ రెడ్డి తీవ్ర గాయాల వల్ల మరణించాడు. కారులో ఉన్న మరెడ్డి అలివేలు, మాలె వెంకటమ్మ, మాలె మంజులకు గాయాలు కాగా, వారికి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సంబంధిత ఫిర్యాది దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగుతోంది.ఈ రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ పరిశీలించి, ఎస్ఐ వెంకన్న కు తగిన చర్యలు తీసుకోవాలని సూచనలు జారీ చేశారు.

## అయ్యప్ప సన్నిధిలో..అపురూప దృశ్యం



క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:గోమాత నేరుగా అయ్యప్ప ప్రధాన విగ్రహంతో కలిసి ఉండదు కానీ జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని శివకేశవ ఆలయంలో గోమాత అయ్యప్ప విగ్రహానికి అనునిత్యం సమీపంలో ఉంటూ అయ్యప్ప భక్తుల పూజలందు కుంటుంది. 41 రోజుల దీక్షా కాలంలో, ముఖ్యంగా మండల పూజ సమయాల్లో భక్తులు గోవుకు ప్రత్యేక పూజలు చేసి, గోవును పూజించడం ద్వారా స్వామి అనుగ్రహం కలుగుతుందని భక్తులు విశ్వసిస్తారు. అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమాలలో గోమాత పూజకు, ముఖ్యంగా కార్తీక మాసంలో లేదా మండల పూజల సమయంలో ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. అయ్యప్ప దీక్షా పరులు సాధారణంగా గోపూజను పరదేవతా పూజగా భావిస్తారు.

## ఇవోన్సీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సాఫ్ట్వేర్ సంస్థ పర్వేద పాఠశాలకు వాటర్ ఫిల్టర్, క్రికెట్ కిట్, స్పోర్ట్స్ డ్రెస్ బహూకరణ.

క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి: బుధవారం ఇవోన్సీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సాఫ్ట్వేర్ సంస్థ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పర్వేద కు విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వాటర్ ఫిల్టర్, క్రికెట్ కిట్ ను బహూకరించడం జరిగింది. అదేవిధంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్, ఆట వస్తువులను అందించడం జరిగింది. ఉన్నత పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభ సమయానికి జూన్ లో లాపట్యాప్ లు అందచేసి వారానికి ఒకేసారి వచ్చి విద్యార్థులకు కంప్యూటర్ తరగతులు బోధిస్తామని తెలియచేయడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు నర్సింగ రావు మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న తాగు నీటి సమస్యను గుర్తించి వాటర్ ఫిల్టర్, స్పోర్ట్స్ సామాగ్రి డొనేట్ చేసినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తూ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని అభినందించడం జరిగింది. ఏవోన్సీస్ సంస్థ ఆర్గనైజర్ మల్లికార్జున్ పాఠశాల లోని విద్యార్థుల మౌలిక అవసరాలను అందించటానికి మేము ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటామని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి,ఆపీసీ చైర్మన్ మంజుల, ఏవోన్సీస్ ప్రతినిధులు రోజా, విజయ్, శంకర్ కృష్ణమూర్తి, ఈశ్వర్, భాను, రంజిత్, శ్రీయ, ప్రశాంతి, శ్రవణ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదయ్య, ఉపాధ్యాయులు, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ చారి, నందు, విశ్వనాథ్, రాజేందర్, కవిత, బసవా రాజ్, స్వేత, జె. మంజుల, మంజులా, విద్యార్థులు పాల్గొన్నారు.






# నగరంలోని అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి... మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

- చర్చికాంపౌడ్ ఓవర్ బ్రిడ్జ్ మరమ్మత్తులకు చర్యలు చేపట్టండి
- ప్రకాష్ నగర్, చర్చికాంపౌండ్ ఓవర్ బ్రిడ్జి ని జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలించిన మంత్రి తుమ్మల

ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: ఖమ్మం నగరంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు సౌకర్యవంతమైన మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం నగరంలోని చర్చికాంపౌండ్, ప్రకాష్ నగర్ ఓవర్ బ్రిడ్జ్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి మంత్రి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బ్రిడ్జ్ ల ప్రస్తుత పరిస్థితి, మరమ్మత్తుల అవసరం, ట్రాఫిక్ సౌకర్యాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. చర్చికాంపౌండ్ ఓవర్ బ్రిడ్జ్ పై ప్రయాణించే వాహనదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. బ్రిడ్జ్ మధ్యభాగంలో రబ్బరు స్ట్రిప్స్ ఏర్పాటు చేసి వాహనాల ప్రయాణాన్ని సాఫీగా మార్చాలని సూచించారు. అలాగే, బ్రిడ్జ్ పై ఉన్న గుంతలు, పగుళ్ల తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో



ఉంచుకుని భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని, బ్రిడ్జ్ మీద ఉన్న పూల కుండలలో మొక్కలు సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. అవసరమైన చోట్ల హెచ్చరిక బోర్డులు, ప్రమాదాల సూచనలు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలను నివారించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నగర అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న అన్ని పనులు నాణ్యతతో, సమయపాలనతో పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను దశలవారీగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల విద్యాధికారి సయ్యద్. అక్బర్ ఘనంగా ఉద్యోగ విరమణ కార్యక్రమం

క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి: బుధవారం మండల విద్యాధికారి ఉద్యోగ విరమణ కార్యక్రమం బద్దం సురేందర్ రెడ్డి గార్డెన్ జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా తెలంగాణ రాష్ట్ర సభాపతి గడ్డం. ప్రసాద్ , స్థానిక శాసన సభ్యులు కాలే. యాదయ్య మరియు జిల్లా విద్యాధికారి శ్రీ సుశీంద్ర రావు హాజరయ్యారు. శంకర్ పల్లి మండలంలో 2015 జులై 10 న జన్వాడ గజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులుగా పదవి బాధ్యతలు చేపట్టి, మండల విధాధికారి గా అదనపు బాధ్యతలు చేపట్టి సుదీర్ఘంగా అధికార విధులు నిర్వహించడం గర్వించదగ్గ విషయమని స్పీకర్ గడ్డం ప్రసాద్ కొనియాడారు. స్థానిక శాసన సభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ మండల విద్యాధికారి అక్బర్ ఎస్ గి టి గా 1989 సెలెక్ట్ అయి నేటికీ 41 సంవత్సరాలు పూర్తి చేశారని కొనియాడారు. జిల్లా విద్యాధికారి శుశింద్ర రావు మాట్లాడుతూ అక్బర్ పదవి విరమణ తర్వాత తన శేష జీవితం సుఖంగా-ఆరోగ్యంగా ఉండాలని, పదవి విరమణ శుభాకాంక్షలు తెలియచేశారు. మండల టి ఆర్ ఎస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, మాజీ ఎమ్ పి పి చిన్న నర్సింలు, మాజీ సర్పంచ్ పొడుగు, శ్రీను పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఎమ్ ఈ లు బాలానగర్ ఎమ్ ఈ ఓ హరిశ్చంద్రర్ నాయక్, కొత్తూరు విద్యాధికారి వెంకట్ రెడ్డి మాజీ మండల విద్యాధికారులు వెంకటయ్య, విజయ్ కుమార్, స్థానిక రావుల పల్లి కళాన్ గజిటెడ్



ప్రధాన ఉపాధ్యాయులు జయ సింహ రెడ్డి ,అమ్దాపూర్ ప్రధాన ఉపాధ్యాయులు రేణుకా,ఎల్ ఎఫ్ ఎల్ ప్రధాన ఉపాధ్యాయులు అరుణ్ సార్, ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పోచన్న, టి పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు చెన్నయ్య, సి పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఎమ్. డి. తాహేర్ అలి, చేవెళ్ల పి ఆర్ టి యు అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి దయానంద్, రాజా శేఖర్, శేరిలింగంపల్లి పి ఆర్ టి యు అధ్యక్షులు హన్మంత్,ఆపస్ మండల అధ్యక్షులు ఎమ్. శ్రీనివాస్,విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీశైలం, అష్రాఫ్, వెంకటయ్య, మండల, జిల్లా వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మరియా, ప్రమోదిని, అర్చన, లలిత,రాము శర్మ, నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వ్యాఖ్యతలు ఆశీర్వాదం మొదలగు వారు పాల్గొన్నారు

# నిబంధనలు పాటించాల్సిందే

- దుకాణదారులకు అధికారుల అవగాహన!

నిజాంపేట్, ఏప్రిల్ 22 (క్రైమ్ మిర్రర్): నిజాంపేట్ మున్సిపల్ సర్కిల్ పరిధిలోని ప్రతి దుకాణంలోనూ పరిశుభ్రత నిబంధనలు విధిగా పాటించాలని అధికారులు స్పష్టం చేశారు. డిప్యూటీ కమిషనర్ సబీర్ అలీ ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది స్థానిక వ్యాపార, దుకాణాల సముదాయాల వద్ద విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతలో భాగంగా తడి, పొడి చెత్తను వేరుచేసేందుకు వీలుగా ప్రతి వ్యాపారి తమ దుకాణాల్లో తప్పనిసరిగా నీలం, ఆకుపచ్చ రంగు చెత్తబుట్టలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే,



నిబంధనల ప్రకారం ప్రతి దుకాణంలోనూ వ్యాపార లైసెన్స్ (ట్రేడ్ లైసెన్స్) సర్టిఫికేట్ను అందరికీ స్పష్టంగా కనిపించేలా గోడకు అతికించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ నిబంధనలు పాటిస్తూ అధికారులకు సహకరించాలని వారు కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఏఎంసీ జయరాజ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ప్రపంచ ధరిత్రి దినోత్సవం అవగాహన సదస్సు నిర్వహించిన యువ శౌర్య సేన

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** శౌర్య సేన ఆధ్వర్యంలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యువ శౌర్య సేన వ్యవస్థాపకుడు రవీందర్ లంటు యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన కరాటే బ్లాక్ బెల్ట్ సిక్స్ డాన్ కాగా, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీత కూడా. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పి. గంగాధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 22న ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని జరుపుకుంటామని, ఇది 1970లో గేలార్డ్ నెల్సన్ ప్రారంభించినదని పేర్కొన్నారు. భూమి మనకు జీవనాధారం కాగా, ప్రస్తుతం మనుషుల వల్ల పర్యావరణ కాలుష్యం, అడవుల నరికివేత, భూగర్భ జలాల తగ్గుదల వంటి సమస్యలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. 2026 సంవత్సర థీమ్ "మన శక్తి మన గ్రహం" అని, పర్యావరణ పరిరక్షణలో ప్రతి వ్యక్తి బాధ్యత కీలకమని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, చెట్లు నాటడం మరియు సంరక్షించడం, రీసైక్లింగ్‌ను ప్రోత్సహించడం, గ్లోబల్ వార్మింగ్‌ను తగ్గించే చర్యలు తీసుకోవడం ద్వారా భూమిని కాపాడుకోవచ్చని సూచించారు. భూమిని రక్షించడం అంటే మన భవిష్యత్ తరాలను రక్షించడం అనే సందేశం అని చెప్పారు.

## మియాపూర్ డివిజన్ పరిధిలోని కాలనీలలో సి ఎం ఎస్ క్లీన్ స్వీప్ కార్యక్రమం..

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** సైబర్‌బాద్ మున్సిపల్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ పరిధిలోని కృషి నగర్, ప్రశాంత్ నగర్, స్టాలిన్ నగర్, ఎం.ఎ నగర్ కాలనీల లో నిర్వహించిన సైబర్‌బాద్ క్లీన్ స్వీప్ డ్రైవ్ లో భాగంగా మియాపూర్ డిప్యూటీ కమిషనర్ శశిరేఖ , తాజ మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సి ఎం సి అధికారులు, జలమండలి అధికారులు మరియు కాలనీ వాసుల తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ . కాలనీలలో క్లీన్ గా ఉంచాలనే ఉద్దేశంతో కాలనీలలో నివసించే ప్రతీ ఒక్కరూ ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, మోహన్ ముదిరాజ్, గంగాధర్, వినోద్, చిన్నా, వెంకటేష్, శివ తదితరులు పాల్గొన్నారు.



# సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లింపు

- రైతుల ఖాతాలలో త్వరగా పంట చెల్లింపులు జమ
- మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం నేలకొండపల్లిలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ నాచేపల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ బాబు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేదలు, రైతుల పక్షపాత ప్రభుత్వంగా, నిరుద్యోగ యువతకు అండదండలుగా, మహిళలకు తోబుట్టువులా ప్రతి ప్రాంతానికి అభివృద్ధి, సంక్షేమం అమలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సహకరించక పోయిన పేదలకు ఇచ్చిన ప్రతి మాట నెరవేర్చాలని రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఆనాటి పాలకులు వరి వేస్తే ఉరి అనే ఆంక్షలకు భిన్నంగా నేడు సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు క్వింటాల్ కు బోనస్ ఇస్తున్నామని మంత్రి తెలిపారు. గతం కంటే అధికంగా ధాన్యం కొనుగోలు చేసి రైతులకు వెనువెంటనే ఖాతాలలో నిధులు ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు. గత పాలకులు లక్ష రూపాయల రుణమాఫీ చేసేందుకు 5 సంవత్సరాల సమయం తీసుకుంటే, మన ప్రభుత్వం ఆరు నెలల కాలంలోనే 21 వేల కోట్ల రూపాయలు విడుదల చేసి 25 లక్షల మంది రైతన్నలకు రెండు లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేశామని అన్నారు. గత ప్రభుత్వం రైతు బంధు క్రింద 10 వేలు అందిస్తే మనం రైతు భరోసా క్రింద 12 వేలు ఇస్తున్నట్లు తెలిపారు. గతంలో ఉన్న గోదాముల కంటే 200 శాతం అధికంగా నిర్మాణం చేసేందుకు కార్యాచరణ చేపట్టామని, ప్రైవేటు రంగానికి దీటుగా రైతన్నల కోసం ప్రభుత్వం కోల్డ్ స్టోరేజీలను నిర్మిస్తుందని త్వరలోనే ఇవి రైతులకు అందుబాటులోకి వస్తాయని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నూతన రేషన్ కార్డులు జారీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. గత పాలకులు మనపై అప్పుల భారం మోపినప్పటికీ అనేక సంక్షేమ కార్యక్రమా లను అప్పులు, వడ్డీలు చెల్లిస్తూ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతిపక్షం సామాజిక మాధ్యమాన్ని ఆయుధంగా మార్చి అబద్దాలను ప్రచారం చేసినప్పటికీ ప్రతి ఎన్నికలలో ప్రజలు ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తున్నారని మంత్రి తెలిపారు. అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అధికంగా మొక్కజొన్న పంట ఉందని, పాలేరు నియోజక వర్గం పరిధిలో ఇప్పటివరకు ఆరు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఖమ్మం రూరల్ మండలంలో మరొక సెంటర్ ఓపెన్ చేయాలని మంత్రి ఆదేశాల మేరకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రైతులు తూర్పార పట్టి నాణ్యమైన పంటను మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని, నాణ్యత ప్రమాణాలు గల పంటలు వెంటనే కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని అన్నారు. రోడ్లపై పంట వేసే సమయంలో తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు పెట్టాలని లేకపోతే రాత్రి సమయంలో ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. ధాన్యం కొనుగోలు సంబంధించి కొనుగోలు కేంద్రాలకు సమీపంలో గల రైస్ మిల్లుకు పంట తరలిస్తున్నామని అన్నారు. రైతులకు ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఇబ్బందులు రాకుండా అవసరమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. లిరాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు మాట్లాడుతూ పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో విజయం సాధించిన తర్వాత మంత్రివర్యులుగా రాష్ట్ర వ్యాప్తంగా సేవలు అందిస్తూనే, స్థానిక సమస్యల పరిష్కారానికి సంబంధించి అవసరమైన నిధులు ప్రభుత్వం చేత మంజూరు చేయిస్తూ, స్థానికంగా అభివృద్ధి పనులు త్వరగా జరిగేలా మంత్రి శ్రీనివాసరెడ్డి పర్యవేక్షిస్తున్నారని అన్నారు. గత సంవత్సరం వచ్చిన వరదల కారణంగా రోడ్లు, చెరువులు మరమ్మతులకు గురయ్యాయని , ఆ సమస్యలను నేడు మంత్రి పరిష్కరించారని అన్నారు. ఇంటిపై నుంచి వెళ్లే కరెంటు వైర్ల తొలగింపు సమస్య దశాబ్దాల నుంచి పెండింగ్ ఉన్నప్పటికీ మంత్రి పొంగులేటి చూపించిన ప్రత్యేక చొరవ కారణంగా నేడు సమస్య పరిష్కారం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ వి. సీతారాములు, సంబంధిత అధికారులు, సెంటర్ ఇంచార్జ్ బి. అశోక్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్టల్లలో చదువుకున్న వారు కూడా కలెక్టర్లు అయ్యారు

**శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ కుమార్**



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** ప్రభుత్వ హాస్టల్లలో చదువుకున్న వారు కూడా కలెక్టర్లు అయ్యారని, హాస్టల్ లో ఉండి చదువుకుంటున్న విధ్యార్థిని విధ్యార్థులు కష్టపడి చదివి ప్రభుత్వ అధికారులు కావాలని శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం నాడు స్థానికి ప్రభుత్వ బాలుర, బాలికల వసతి గృహాలలో సేవా ఫౌండేషన్ ఆద్వర్యంలో, సంగారెడ్డికి చెందిన బెందె.శివ, అశ్విని దంపతులు మంచి రుచికరమైన భోజనంతో పాటు స్వీట్లు, పండ్లను విధ్యార్థులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా నరేష్ మాడ్లాడుతూ నిరుపేద పిల్లలు మాత్రమే ఇలాంటి హాస్టల్లలో చదువుతారని, ప్రభుత్వం ఆదుకుంటున్నప్పటికి ఇంకా అనేక అవసరాలు ఉంటాయి కాబట్టి దాతలు తమకు తోచిన విధంగా సహృదయం తో సహకరించాలని తెలిపారు. ఇలాంటి హస్టల్లలో ఉండి చదువుకున్న వాల్లు ఎందరో కలెక్టర్లు, ఎస్పీలు అయ్యారని, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే చదువుతో దేన్నైనా సాధించవచ్చని తెలిపారు. అనంతరం ఎన్కెపల్లి వద్ద ఉన్న శ్రీ దక్షిణా మూర్తి అచలగురు మందిరంలోని భక్తులకు కూడా అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కార్తిక్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ వైభవ్, నర్సింహారెడ్డిలు పాల్గొన్నారు.



స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రా రెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా కౌకుంట్ల లో స్మారక ఘాట్ వద్ద నివాళులు అర్పించిన రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రాజేందర్ నగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి తో మీర్ పేట్ మున్సిపల్ మాజీ కార్పొరేటర్లు ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్, ధనలక్ష్మి రాజ్ కుమార్, స్థానిక నాయకులు పాల్గొన్నారు. (బాలాపూర్ క్రైమ్ మిర్రర్)

## ఆర్టీసీ కార్మికుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలి.

**రవికుమార్ యాదవ్...**

**మియాపూర్ క్రైమ్ మిర్రర్ :** ఆర్టీసీ కార్మికుల తమ న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించాలని హెచ్‌సీయూ డిపో మరియు మియాపూర్ డిపో గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మెకు తెలంగాణ రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ సంపూర్ణ మద్దతు తెలియచేసారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు.. యూనియన్లను పునరుద్ధరించాలని, 2021, 2025 వేతన సవరణ, 2017 పీఆర్సీ బకాయిలు, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు సహా అన్ని సమస్యలను ఈ ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ఎన్నో ఏండ్లుగా ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందిస్తున్న కార్మికులను గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని, ఎన్నికలకు ముందు ఆర్టీసీ కార్మికుల యొక్క న్యాయమైన డిమాండ్లను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి.. అధికారంలోకి వచ్చాక వారి డిమాండ్లను పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు సాధించుకునేందుకు చేస్తున్న పోరాటానికి.. ఆర్టీసీ కార్మికుల పక్షాన భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియచేసారు. ఇకనైనా ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లేష్, బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,రాము, రాఘవేంద్ర,దరగయ్య, సుభాష్ గౌడ్, శ్రీనివాస్, రాజాబాబు మొదలగు వారు పాల్గొన్నారు.



# ఆదర్శంగా నిలిచిన ఫిల్టర్ బెడ్ పాఠశాల

**కార్పొరేట్‌కు ఏమాత్రం తీసిపోని విద్య: ఎంఈఓ రాథోడ్ రమేష్**

**మందమర్రి, ఏప్రిల్ 22 (క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్యలో కార్పొరేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోవని మండల విద్యాధికారి రాథోడ్ రమేష్ స్పష్టం చేశారు. పట్టణంలోని ఫిల్టర్ బెడ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి విద్యార్థుల కాన్వొకేషన్ డే వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రమేష్ విద్యార్థులకు ఉత్తీర్ణత పత్రాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయుల అంకితభావం,నిరంతర కృషి వల్లే ఈ పాఠశాల రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిందన్నారు. నాణ్యమైన విద్యాబోధనలో ఈ బడి ముందంజలో నిలుస్తోందని పేర్కొన్నారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం ఉపాధ్యాయులు అహర్నిశలు శ్రమిస్తున్నారని, తల్లిదండ్రుల సహకారం కూడా విశేషమని తెలిపారు. వినూత్న,శాస్త్రీయ బోధనా పద్ధతులతో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తున్నారని చెప్పారు. నాణ్యమైన విద్య అందుతుండటంతోనే పాఠశాలలో అడ్మిషన్లు



పెరుగుతున్నాయని వెల్లడించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను అలరించాయి. ముఖ్యంగా అంబేద్కర్ ఆశయాలను ప్రతిబింబించిన నృత్యరూపకం విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వైద్య శ్రీనివాస చారి, ఉపాధ్యాయులు ఉమాదేవి, శ్రీనివాస్ జలంపెల్లి,లలిత, రవి, మంజుల,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ దూలం అంజలి,ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలు

**దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం**

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే చెన్నైలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని ఉద్దేశించి ఉగ్రవాది అనడం, ఉగ్రవాదితో పోల్చడంపై మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 2 బిజెపి అధ్యక్షులు తులసి ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మల్లిఖార్జున ఖర్గే దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. అనంతరం మల్లిఖార్జునఖర్గే డౌన్ డౌన్, కాంగ్రెస్ పార్టీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని, దీనికి ఖర్గే వెంటనే ప్రధాన మోడీకి, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి రాజ్, ప్రధాన కార్యదర్శులు సిద్దాల శ్రీనివాస్, కసిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, మాజీ ప్రధాన



కార్యదర్శి గాజుల మధు, ఇంద్రావత్ రవి నాయక్, మేకల రవీందర్ రెడ్డి, కాశీరాం యాదవ్, జగన్ ముదిరాజ్, సత్తయ్య, సుధాకర్, వేణు గోపాల్ రెడ్డి, రంగారెడ్డి, మల్లేష్, కిషోర్, శశి, శివ, జేడీ పవన్, ప్రతాప్ రెడ్డి, దశరథ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అక్షర యోధులకు రక్షణ కవచం

**హెల్మెట్ ప్రాముఖ్యతపై ఎస్పీ పవార్ వినూత్న అవగాహన**

**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం జరిగిన, ఒక ప్రత్యేక కార్యక్రమం కేవలం ఒక అవగాహన సదస్సుగా మాత్రమే కాకుండా, ప్రజా రక్షణ పట్ల జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ కి ఉన్న నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది. రోడ్డు భద్రత అనేది కేవలం చట్టం అమలు చేయడం మాత్రమే కాదు, అది ఒక సామాజిక సంస్కృతిగా మారాలని ఆకాంక్షించే ఎస్పీ పవార్, ఈ మార్పు మీడియా మిత్రులతోనే ప్రారంభం కావాలని పిలుపునిచ్చారు. సమాజానికి దిక్సూచిలా నిలిచే పత్రికా ప్రతినిధులు, స్వయంగా హెల్మెట్ ధరించి ఆదర్శంగా నిలిచినప్పుడే సామాన్య ప్రజల్లో చైతన్యం త్వరగా వస్తుందని, ఆయన వ్యక్తం చేసిన అభిప్రాయం అందరినీ ఆలోచింపజేసింది. ద్విచక్ర వాహన ప్రమాదాల్లో పోయేది కేవలం ప్రాణం మాత్రమే కాదని, ఆ ప్రాణంపై ఆధారపడ్డ కుటుంబాలు వీధిన పడతాయనే పచ్చి నిజాన్ని గుర్తు చేస్తూ, హెల్మెట్ ధరించడం అనేది బాధ్యతగా గుర్తించాలని ఆయన కోరారు. శాంతలక్ష్మి ఫౌండషన్ సహకారంతో, మీడియా సభ్యులకు హెల్మెట్లు పంపిణీ చేసిన, ఎస్పీ పవార్ దూరదృష్టిని, మానవీయ కోణాన్ని ఆవిష్కరించింది. కేవలం జరిమానాలతో భయపెట్టడం కాకుండా, ప్రేమతో ప్రాణాల విలువను వివరించి, ప్రతి ఒక్కరూ క్షేమంగా ఇంటికి చేరాలనే సదుద్దేశంతో ఆయన తీసుకుంటున్న, ఇటువంటి చర్యలు జిల్లా ప్రజల మన్ననలు పొందుతున్నాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఇతర పోలీస్ అధికారులు పాల్గొని, ఎస్పీ పవార్ మార్గదర్శకత్వంలో, రోడ్డు భద్రతను ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్తామని చాటిచెప్పారు.









## మృతురాలి కుటుంబానికి నిత్యవసర సరుకుల అందజేత

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నరసాపురం గ్రామానికి చెందిన ఓర్సు పుష్ప ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజల రమేష్ సహకారంతో 75 కేజీల బియ్యాన్ని మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గుర్రం కుమారస్వామి,రాష్ట్ర కార్యదర్శి గుంజ నరసింహ,నాయకులు పల్లపు దుర్గయ్య, పల్లపు రవి, మృతురాలి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శివానంద స్వామి సన్యాస దీక్ష స్వీకరణ మహోత్సవం

**ఆమనగల్లు(క్రైమ్ మిర్రర్):** రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణంలో నిత్యశుధానంద స్వామి క్షేత్రం, శ్రీ రామదూత ఆశ్రమంలో బుధవారం శ్రీ శివానంద స్వామి సద్గురువుల, ప్రముఖ పీఠాధిపతులు, భక్తుల సమక్షంలో తురియాశ్రమ (సన్యాస దీక్ష స్వీకరణ) ను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వ్యాసాశ్రమ వ్యాస పీఠాధిపతులు పూజ్య శ్రీ శ్రీ శ్రీ పరిపూర్ణానంద గిరి స్వామి సన్యాస స్వీకరణ కార్యక్రమం జరిపించారు. వివిధ ఆశ్రమాల పీఠాధిపతులు, ఆశ్రమాధిపతులు, స్వామీజీల మాతాజీల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. పచ్చటి తోరణాలతో, కాషాయపు జెండాలతో, తోరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన ఆశ్రమంలో అభిషేకాలు, యజ్ఞాలతో పాటు పీఠాధిపతులు హిందూ సనాతన ధర్మం గురించి భక్తులకు వివరించారు. భక్తుల సౌకర్యార్థం ఆశ్రమ సభ్యులు అన్ని ఏర్పాట్ల తోపాటు రామదూత ఆశ్రమం ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దొంతు సత్యం, రేగట్టే శ్రీనివాసులు, రేగట్టె కౌసల్య, పరమేష్, వెంకటయ్య, వీరమల్ల ముత్యాలు, పట్టణ ప్రముఖులు, ప్రజలు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ కోళ్ల ఫారాలకు ఎస్సై వత్తాసు

- బాధితులపైనే అక్రమ కేసులా?
- మర్రిగూడ ఎస్సైపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి గ్రామస్తుల ఫిర్యాదు.

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మర్రిగూడ మండల పరిధిలోని, దామెరభీమనపల్లిలో ఏర్పాటు చేసిన, విలేకరుల సమావేశంలో మాజీ ఎంపిటిసి సిలివేరు విష్ణు మాట్లాడుతూ.. దామెర భీమనపల్లి గ్రామ శివారులోని, సర్వే నెంబర్ 581లో ప్రభుత్వపరంగా ఎటువంటి అనుమతులు లేకుండా, అక్రమంగా కోళ్ళ ఫారాల నిర్మాణం చేపట్టడం వల్ల, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిర్మాణాల వల్ల వెలువడే భరించలేని దుర్వాసన, ఈగలు, దోమల బెడదతో గ్రామస్తుల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోందని, దీనిపై తాము ప్రజాస్వామ్యబద్ధంగా, ఆందోళనలు చేస్తున్నామని వివరించారు. ఈ అక్రమ నిర్మాణాలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, వారు కూడా వీటికి ఎటువంటి అనుమతులు లేవని స్పష్టం చేసినప్పటికీ, మర్రిగూడ ఎస్సై మునుగాల కృష్ణారెడ్డి మాత్రం, యజమానికి కొమ్ముకాస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. కోళ్ళ ఫారాల యజమాని ఇచ్చిన తప్పుడు పిటిషన్లపై, ఎటువంటి ప్రాథమిక విచారణ జరపకుండానే, కేవలం తమ హక్కుల కోసం పోరాడుతున్న గ్రామస్తులపై ఎస్సై అక్రమ కేసులు, నమోదు చేస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని వారు మండిపడ్డారు. ఇది చాలదన్నట్లు, గ్రామంలోని పలు సివిల్ వివాదాల్లో కూడా ఎస్సై



అనవసరంగా, జోక్యం చేసుకుంటూ పేద ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నారని విమర్శించారు. ఒక రక్షక భటుడిగా ప్రజలకు రక్షణ కల్పించాల్సిన ఎస్సై, అక్రమదారులకు వత్తాసు పలుకుతూ, సామాన్యులను ఇబ్బంది పెట్టడం శోచనీయమని పేర్కొన్నారు. ఈ విషయమై జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌కు విన్నవించామని, బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న ఎస్సై కృష్ణారెడ్డిని వెంటనే విధుల నుండి తొలగించి, సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. నిబంధనలు అతిక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకునే వరకు పోరాడుతామని అన్నారు. గ్రామస్తులపై, బనాయించిన అక్రమ కేసులను ఎత్తివేసే వరకు తమ పోరాటం ఆపబోమని గ్రామస్తులు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దామెర భీమనపల్లి గ్రామ ప్రజలు, బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్.రాజా రమేష్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

**మంచిర్యాల,ఏప్రిల్ 22: (క్రైమ్ మిర్రర్):** సమాజ సేవలో భాగంగా సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతమైంది. ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ రాజా రమేష్ పుట్టినరోజు సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్‌లో బుధవారం ఈ శిబిరం నిర్వహించారు. తలసేమియా, సికిల్ సెల్ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు ఉపయోగపడేలా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. రామకృష్ణాపూర్ క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు సరిగమల తిరుపతి,అధ్యక్షుడు కడగొండ సాయికుమార్ ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించారు.శిబిరంలో సుమారు 50 మంది దాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవతా భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ ఆర్గనైజేషన్ సభ్యులు రహీం,జీఎస్ఆర్ వైస్ ప్రెసిడెంట్ ఆకినపెల్లి సురేష్,జాయింట్ సెక్రటరీ కనకం అరవింద్, సభ్యులు కడగొండ శివకుమార్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.అదేవిధంగా రెడ్ క్రాస్




సొసైటీ చైర్మన్ భాస్కర్ రెడ్డి,జనరల్ సెక్రటరీ చందూరి మహేందర్,జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్,డాక్టర్ ప్రేమ్ సాయి తదితరులు హాజరై శిబిరానికి మద్దతు తెలిపారు.బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సుజాత,లావణ్య, రజిత సేవలందించారు.ఈ సందర్భంగా రక్తదాతలు, నిర్వాహకులు డాక్టర్ రాజా రమేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# మాలదారులకు అన్నప్రసాదం

**డా. రాజా రమేష్ బర్త్‌డే సందర్భంగా జిఎస్ఆర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమం**

**రామకృష్ణపూర్ ఏప్రిల్ 22 (క్రైమ్ మిర్రర్):** హనుమాన్ మాల ధరించిన దీక్షా పరులకు జిఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భిక్షా కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని విజయగణపతి ఆలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మాలదారులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.ఫౌండేషన్ సభ్యులు తెలిపారు అధ్యక్షులు డా. రాజా రమేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. సమాజంలో పేదలకు సహాయం చేయడం లక్ష్యంగా ఫౌండేషన్ సేవలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఆంజనేయ స్వామి ఆశీస్సులతో సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్ గౌడ్, ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ అకినపల్లి సురేష్, యూత్ నాయకులు రామిడి లక్ష్మీకాంత్, కొండా కుమార్, తిరుపతి, పొన్నం హరీష్, మని, శ్రీకాంత్, రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# భూమి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: డిఇఓ రమేష్ కుమార్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్):** భూమిని కాపాడటం, విద్యార్థుల్లో పర్యావరణ అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ అన్నారు. భూమి మన ఏకైక నివాసమని, అది గాలి, నీరు, ఆహారం వంటి జీవనాధారాలను అందిస్తుందని పేర్కొంటూ, దాని రక్షణ బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచ ధరిత్రి దినోత్సవం (ఎర్త్ డే) సందర్భంగా బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా “పర్యావరణాన్ని రక్షించడం అంటే మన భవిష్యత్తును రక్షించుకోవడమే” అనే నినాదంతో విద్యార్థులు సైకిల్ ర్యాలీ చేపట్టి ప్రజల్లో చైతన్యం కలిగించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిఇఓ ఏ. రమేష్ కుమార్ మాట్లాడుతూ....., పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి కర్తవ్యమని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు చిన్న వయస్సులోనే పర్యావరణ విలువలను అలవర్చుకోవాలని, వాటిని సమాజానికి తీసుకెళ్లి ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. భూమి తల్లి సంరక్షణ కోసం చెట్ల పెంపకం, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, నీటి వనరుల సంరక్షణ వంటి చర్యలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని డిఇఓ పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలకు తీవ్రమైన సమస్యలు ఎదురవుతాయని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా రైతులు తమ పంట పొలాల్లో వినియోగించే ఎరువుల



వాడకాన్ని తగ్గించాలని, ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులకు ఈ విషయాన్ని గుర్తు చేయాలని, ఎరువుల వాడకం వల్ల కలిగే అనర్థాలను భూమి తన ఉనికిని కూలిపోతుందనే ప్రమాదాన్ని వివరించాలని తెలిపారు. పుడమి సంరక్షణ చర్యలను ఒక ఉద్యమంగా చేపడితేనే భావితరాల మనుగడ సాధ్యమవుతుందన్నారు. మనుషుల మితిమీరిన అవసరాలు, అనాలోచిత చర్యలతో భూమి తన జీవాన్ని కోల్పోతున్నదని, దీంతో సమస్త ప్రాణికోటికి నష్టం జరుగుతున్నదని తెలిపారు. ప్లాస్టిక్‌తో పుడమి ఉనికి ప్రమాదంలో పడిందని డిఇఓ పేర్కొన్నారు. సైకిల్ ర్యాలీలో విద్యార్థులు పాల్గొని పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన నినాదాలు చేస్తూ పట్టణంలో చైతన్యం కలిగించారు. పుడమితల్లి సంరక్షణపై అవగాహన గోడపత్రికలను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కురుమయ్య, జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావు, అకాడమిక్ మానిటరింగ్ అధికారి కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలు,వసతి గృహాలలో మరమత్తు పనులను పూర్తి చేయాలి

- ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతులను కల్పించాలి...
- ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలి..
- స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ భాస్కర్ రావు



**యాదాద్రి జిల్లా, ఏప్రిల్ 23, క్రైమ్ మిర్రర్ :** పాఠశాలలు, వసతి గృహాల్లో అవసరమైన మరమ్మతులను గుర్తించి అంచనాలు సిద్ధం చేసి వేసవి సెలవుల్లో పనులు పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం రామన్నపేట మండలంలో అదనపు కలెక్టర్ పర్యటించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎస్సీ బాలుర హాస్టల్ ను సందర్శించి హాస్టల్లో ఉన్న రిపేర్లను గుర్తించాలని ,హాస్టల్ ప్రత్యేక అధికారిని, హాస్టల్ వార్డెన్ కు సూచించారు. అనంతరం జనంపల్లి లోని రెసిడెన్షియల్ కళాశాలను సందర్శించి ప్రిన్సిపాల్ హాజరు కాకపోవడం గమనించడంపై ఎందుకు హాజరు కాలేదని ఆరా తీసి ఆగ్రహం వ్యక్తం చేశారు. తదుపరి మండల పరిషత్ కార్యాలయంలో ఎం.పి.డి.ఓ, ఎం.పి.ఓ , ఏ.పి. ఎం లతో సమీక్ష సమావేశం నిర్వహించి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు త్రాగు నీరు, టెంట్, తదితర మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పారదర్శకంగా ధాన్యం కొనుగోలు చేపట్టాలన్నారు. వేసవి లో తాగు నీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నీటి సరఫరా చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పురోగతి పై అడిగి తెలుసుకొని వివిధ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను త్వరగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పేమెంట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఖర్గే వ్యాఖ్యలపై భగ్గుమన్న బీజేపీ... నేలకొండపల్లిలో దిష్టిబొమ్మ దహనం!

**క్రైమ్ మిర్రర్ పాలేరు :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇటీవల చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా, భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ జాతీయ పార్టీ పిలుపు మేరకు నేలకొండపల్లి సెంటర్‌లో శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి కాంగ్రెస్ తీరును ఎండగట్టారు. ఈ సందర్భంగా ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. అయినప్పటికీ, పార్టీ కార్యకర్తలు తమ నిరసనను గట్టిగా వినిపిస్తూ ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించిన బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు హుందాతనాన్ని విస్మరించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దేశ ప్రధానిపై రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే వంటి నేతలు పదేపదే అసభ్యకరమైన మరియు పిచ్చి మాటలతో విమర్శలు చేయడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని ధ్వజమెత్తారు. బీజేపీ ఎదుగుదలను చూసి ఓర్వలేకనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని, ఇవి ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై ఉన్న నమ్మకాన్ని పూర్తిగా పోగొడుతున్నాయని ఆయన హెచ్చరించారు. ప్రధాని గౌరవానికి భంగం కలిగించేలా మాట్లాడితే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.



# ఆడపిల్లను రక్షించండి .. చదివించండి

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** సమగ్ర శిశు అభివృద్ధి పథకం ఆధ్వర్యములో కొంపల్లి ఉన్నత పాఠశాలలో అంగన్వాడి ఆధ్వర్యములో ఆడపిల్లలను రక్షించండి ..ఆడపిల్లను చదివించండి అనే ఆశంపై కిశోర బాలికలకు వ్యాస రచన పోటీలను నిర్వహించి ,గెలుపొందిన వారికి ఉప సర్పంచ్ వెదిరే విజేందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకటనారాయణ లు విద్యార్ధులకు బహుమతులు అందజేశారు..

# ఏ బి సి కేటగిరి ఉద్యమకారులను ఏకకాలంలో గుర్తించాలి

**-సంగిశెట్టి క్రిస్టఫర్ మలిదశ ఉద్యమకారుడు**



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించడానికి కేకే కమిటీని వేయడం అది ఉద్యమకారులకు సమ్మతం కాదని నిజంగా ఉద్యమకాలను గుర్తించాలంటే చట్టబద్ధత కలిగిన జ్యుడీషియల్ కమిషన్ వేయాలని మలిదశ ఉద్యమకారుడు టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం చెబుతున్నట్లుగా ఏబిసి కేటగిరి లను విభజించడం కాలయాపన కోసమేనని ఆయన మండిపడ్డారు ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఏబిసి కేటగిరిలను ఏకకాలంలో గుర్తించాలని ఆయన అన్నారు.

# పార్టీ కార్యకర్తలకు అండగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

- మృతి చెందిన కుటుంబానికి పరామర్శ

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** మహాదేవపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన చాకినాల ఫక్కిర్ ఇటీవలే మరణించగా వారి కుటుంబ సభ్యులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ మృతి చెందిన కుటుంబానికి అండగా ఉంటామని, కష్టకాలంలో ప్రభుత్వం లేదా పార్టీ తరపున సహాయం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్, సూరారం గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకుల శివ, ఉపాధ్యక్షుడు రత్న రమేష్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు దేవులపల్లి కేశవ్, బందెల వెంకటేష్, తలారి రవి సాగర్, దుర్గం బాలమల్లు, భూపెల్లి రవితేజ, నాగుల తిరుపతి, బందెల కిష్టయ్య, రైనేని అశోక్ బీఆర్ఎస్ నాయకులు మరియూ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జిల్లా సమగ్ర శిక్షా గణాంక అధికారిగా డి.కురుమయ్య

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్):** నాగర్ కర్నూల్ సమగ్ర శిక్ష అభియాన్ పథకంలో జిల్లా సమగ్ర శిక్ష గణాంక అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న ఎం. మధుసూదన్ రెడ్డి దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడంతో, ఆ బాధ్యతల నిర్వహణలో అంతరాయం కలగకుండా ఉండేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తక్షణ చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో జిల్లా విద్యాధికారి (డీఈఓ) రమేష్ కుమార్ బుధవారం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేస్తూ, నాగర్ కర్నూల్ మండల విద్యాధికారి డి. కురుమయ్యకు సమగ్ర శిక్ష అభియాన్ ఇంచార్జి ఫైనాన్స్ అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఉత్తర్వుల ప్రకారం, సమగ్ర శిక్షకు సంబంధించిన ఆర్థిక వ్యవహారాలు, గణాంక పరిపాలన, ప్రణాళిక అమలు తదితర అంశాలను కురుమయ్య పర్యవేక్షించనున్నారు. జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీలు), సమగ్ర శిక్ష అభియాన్ కింద పనిచేస్తున్న బోధన మరియు బోధనేతర సిబ్బంది జీతభత్యాల చెల్లింపులు, పాఠశాలల నిర్వహణకు సంబంధించిన నిధుల వినియోగం, వివిధ పథకాల అమలు వంటి కీలక అంశాలు ఈ విభాగం పరిధిలోకి వస్తాయి. ఈ పనుల్లో ఎలాంటి ఆలస్యం లేకుండా సక్రమంగా కొనసాగేందుకు అనుభవజ్ఞుడైన అధికారిని నియమించడం అవసరమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు డీఈఓ రమేష్ కుమార్ వెల్లడించాయి. బుధవారం జిల్లా సమగ్ర శిక్ష డీఈఓ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డి.



కురుమయ్య తన కొత్త బాధ్యతలను అధికారికంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, ఇతర సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు రాజశేఖర్ రావు, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, సుజాత ఆయనకు అభినందనలు తెలియజేశారు. కొత్త బాధ్యతల్లో భాగంగా సమగ్ర శిక్ష అభియాన్ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించి, విద్యా ప్రమాణాల అభివృద్ధికి కృషి చేస్తానని కురుమయ్య పేర్కొన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు తీర్పును ం కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేపట్టాలి

**వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్లు మరియు మత మార్పిడి అంశంపై ఇచ్చిన తాజా తీర్పుపై కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య కోరారు బుధవారం రోజున చిట్యాల మండల కేంద్రంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ..సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్లపై ఇచ్చిన తీర్పు తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. రిజర్వేషన్లను మతంతో అనుసంధానం చేయడం పూర్తిగా అభ్యంతరకరం. గౌరవ న్యాయస్థానం ఈ తీర్పును వెంటనే రివ్యూ చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి, మతానికి, రిజర్వేషన్లకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టంగా పేర్కొనాలని రిజర్వేషన్లు ఎందుకు వచ్చాయో గుర్తు చేసుకోవాలి. శతాబ్దాలుగా దళితులు ఎదుర్కొంటున్న అంటరాని తనం, సామాజిక వివక్ష, ఆర్థిక-విద్యా వెనుకబాటుతనం నుండి బయటపడేందుకు రాజ్యాంగం ప్రత్యేక హక్కుగా రిజర్వేషన్లను కల్పించింది. ఇవి మతానికి సంబంధించినవి కాదు; ఇవి సామాజిక న్యాయం సాధించడానికి తీసుకున్న చారిత్రక చర్యలని తెలియజేశారు. మన దేశంలో అందరికీ మత స్వేచ్ఛ ఉంది. ఎవరైనా ఏ మతాన్ని అనుసరించవచ్చు. కానీ అదే స్వేచ్ఛ దళితులకు వర్తించదా? మతం మారితే రిజర్వేషన్లు కోల్పోవాల్సి వస్తుందా? ఇది అన్యాయం. ఒకవైపు మత స్వేచ్ఛను కల్పిస్తూ, మరోవైపు హక్కులను కత్తిరించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు. దళితులు ఇతర మతాలలోకి మారితే ఎస్సీ రిజర్వేషన్లు వర్తించవు అనే తీర్పు తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది. ఈ తీర్పును అమలు చేయవద్దని సుప్రీంకోర్టును కోరారు కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని రాజ్యాంగ సవరణ ద్వారా ఈ అన్యాయాన్ని సరిదిద్దాలి. సమాజంలో ఇంకా దళితులపై వివక్ష కొనసాగుతోంది. వారు మతం మార్చుకున్నా ఆ వివక్ష తగ్గదు. కాబట్టి మతాన్ని ఆధారంగా చేసుకుని హక్కులను నిరాకరించడం పూర్తిగా తప్పు. ఈ తీర్పు హిందుత్వ శక్తులకు ఆయుధంగా మారి, దళితులపై దాడులు మరింత పెరగడానికి దారి తీసే ప్రమాదం ఉందని గుర్తు చేశారు. అంటరానితనాన్ని నిర్మూలించడానికి వచ్చిన రిజర్వేషన్లను బలహీనపరచే ఏ చర్యనైనా అంగీకరించలేం. సామాజిక న్యాయం స్థానంలోకి మనుధర్మాన్ని ప్రోత్సహించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనిపై అన్ని రాజకీయ పార్టీలు స్పందించాలని కోరారు. రెండు తెలుగు రాష్ట్రాల అసెంబ్లీలు ఈ అంశంపై తీర్మానాలు ఆమోదించి, కేంద్రానికి రాజ్యాంగ సవరణ కోసం పంపాలన్నారు . రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపాధ్యాయులు అందజేసిన వ్యవసాయ కార్మికులందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12,000 ఇస్తానని చెప్పి రెండు సంవత్సరాలు గడిచిన నేటికి అతిగతి లేదని ఎన్నికల్లో వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కల్లూరి కుమారస్వామి సహాయ కార్యదర్శి గుడిసె లక్ష్మీనారాయణ ప్రజా సంఘాల నాయకులు జిట్టా నగేష్ అవిశెట్టి శంకరయ్య. అరూర్ శ్రీనివాస్





# బాజపా మండల శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దగ్ధం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ దిష్టిబొమ్మ దగ్ధం కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోడీని ఉగ్రవాదితో పోల్చడం హేయమైన చర్యని బిజెపి మండల అధ్యక్షుడు సుదర్శన్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు తరచుగా ఏమి చేయాలో తోచని స్థితిలో మతిస్థిమితం లేకుండా నోటికి వచ్చిన విధంగా భారత ప్రధానిని పట్టుకొని ఉగ్రవాదుతో పోల్చడం, దుర్మార్గమని, రాబోయే రోజుల్లో ఇలాంటి వాక్యాలు పునరావృతం అయితే కాంగ్రెస్ పార్టీని ఈ రాష్ట్రంలో ఎక్కడికక్కడ ఎండగడతావని వారు తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ,బచ్చు శ్రీనివాస్, రాములు,తానేష, నరసింహ,మాజీ ఉపసర్పంచ్ మచ్చగిరి,రావుల పద్మా రెడ్డి,మండల పదాధికారులు మందుల నాగరాజు, లోడే లింగస్వామి గౌడ్,గంగాధరీ దయాకర్,మండల నాయకులు మచ్చ గిరి,మహేష్, బుంగమట్ల మహేష్, ఆమనగంటి శివ,ఆవుల శీను,వార్డు మెంబర్లు చారి, ఉపేందర్,రాజేశ్వర చారి,జనార్దన్ రెడ్డి, మైసొల్ల నరసింహ, వేణు రెడ్డి,వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**

**యాదాద్రి జిల్లా,ఏప్రిల్ 22,క్రైమ్ మిర్రర్:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం మినీ మీటింగ్ హాల్‌లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి ఇంజనీర్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు సొంత ఇంటి కళ నెరవేర్చే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే స్లాబ్ లెవెల్ పూర్తి అయిన ఇండ్లకు గృహప్రవేశాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పి డి శ్రీరాములు, డిఈ ,ఏఈ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

